



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 04 సెప్టెంబర్ 2025


# ఓటర్ లిస్టులో గందరగోళం?

**"మల్కాపూర్ పంచాయతీ ఓటర్ లిస్ట్‌లో వార్డు-వారిగా భారీ వ్యత్యాసాలు: 304 నుంచి 547 వరకు"**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలంలోని మేజర్ గ్రామమైన మల్కాపూర్ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన గ్రామం. ఎవరైతే ప్రజా ప్రతినిధులుగా గెలుస్తారో వారికీ రాజకీయంగా ప్రభావం చూపించే స్థాయి ఈ గ్రామానికి ఉంది. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మల్కాపూర్ పంచాయతీ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.గ్రామ పంచాయతీ వద్ద తాజాగా ప్రదర్శించిన ఓటర్ లిస్ట్‌లో అవకతవకలు జరిగాయంటూ కొందరు ఓటర్లు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. గ్రామంలో మొత్తం 14 వార్డులు

మొత్తం ఓట్లు 5,068
అతి తక్కువ: 11వ వార్డు 304 ఓట్లు
అతి ఎక్కువ: 13వ వార్డు 547 ఓట్లు
సగటు : సుమారు 361.57 ఓట్లు/వార్డు

మిగతా 2 లో..

## జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

జీపీఓ అభ్యర్థుల కోసం ఉచిత బస్సులు

ప్రత్యేక అధికారులు నియామకం - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

రాష్ట్ర వ్యాప్తంగా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారు. హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా

మిగతా 2 లో..

## ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం

**-గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యత లక్ష్యంగా ఆర్బిఐ చర్యలు ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్**




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుందని, గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యత లక్ష్యంగా ఆర్బిఐ చర్యలు చేపట్టిందని ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు వినియోగదారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన

మిగతా 2 లో..

## నేడు అందోల్‌కు దామోదర రాక

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**అందోల్ మేజర్ న్యూస్:**

సంగారెడ్డి జిల్లాలో నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ పర్యటనకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. ఇందులో భాగంగా ఆందోల్ నియోజకవర్గంలో రూ.31.24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేయనున్నారు. నియోజకవర్గంలోని చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ వద్ద రూ. 6.20 కోట్లతో కేజీబీవీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.2.56 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మిగతా 2 లో..

## ప్రజలకు అందని ప్రత్యేక అధికారుల పాలన

**పల్లెల్లో పెరుగుతున్న సమస్యలు**




2 లో..

## నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.....



# యూరియా కోసం రైతుల కష్టాలు తీరేది ఎన్నడో

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

దూళ్మిట్ట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు యూరియా కోసం రైతులు బుధవారం తెల్లవారుజాము నుండి వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి కేంద్రానికి చేరుకొని పాస్ పుస్తకాలు ఆధార్ కార్డు లైన్లో పెట్టి క్యూ లైన్ కట్టారు. అధికారులు క్యూ లైన్ కట్టిన రైతులకు ముందుగా టోకెన్లు అందజేసి యూరియా బస్తాలు అందజేశారు. ఉదయం నుండి వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో రైతు వేదికకు తరలి రావడంతో మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో పోలీసులు రైతులను అదుపు చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించకపోవడంతో రైతులు యూరియా కష్టాలు తీరేదన్నడు పంటలు పండేదెన్నడు అంటూ అధికారులు ప్రభుత్వం తీరుపై రైతులు మండి పడ్డారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే సరైన సమయానికి యూరియా అందక పంటలు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.



## గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలోని శాంతినగర్ లో శాంతి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండప నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే వారికి విఘ్నాలను తొలగిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్,న్యాయవాది జీవన్ రావు,నాయకులు ప్రభు రెడ్డి, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందని ప్రత్యేక అధికారుల పాలన

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ వద్ద ఫిర్యాదులు జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం గత సంవత్సరం సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. అయితే ప్రత్యేకాధికారులు పల్లెల్లోకి రాకుండా, సమస్యలను చూడకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సెక్రటరీలు ప్రతిరోజూ డిఎస్ఆర్ ఫోన్ ద్వారా ఆన్లైన్ కొడుతున్నా, కొంతమంది తమ కింది సిబ్బందితో ఆ పనులు చేయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్ లైట్లు, త్రాగునీటి సమస్యలపై ప్రశ్నిస్తే నిధులు లేవని అధికారులు చెబుతున్నారు. అక్రమ నిర్మాణాలపై మీడియా కథనాలు ప్రచురిస్తే మీడియా మిత్రులపైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. కొంతమంది అధికారులు ప్రజలకు సమాధానం చెప్పడం బదులు పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ లిస్టుల్లో కూడా భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయి. కొన్ని వార్డుల్లో ఎక్కువ, కొన్ని వార్డుల్లో తక్కువ ఓట్లు చేర్చడం జరిగింది. అంతేకాకుండా బీహార్ రాష్ట్రానికి చెందిన ఓటర్ల నమోదు కూడా కొండాపూర్ మండలంలో జరిగింది.

## జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –అభ్యర్థులు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులకు ముందుగానే సమాచారం అందించి, సమయానికి హైటెక్స్‌కు చేర్చాలని ఆదేశించారు. నియామక కార్యక్రమానికి సంబంధించి సంబంధిత జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులకు కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురీ, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ పాల్గొన్నారు.ఈ కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ం– సంగారెడ్డి జిల్లా నుంచి మొత్తం 239 అభ్యర్థులు ఎంపికైనట్లు వివరించారు . ఇందులో స్థానిక కోటా కింద 209, స్థానికేతర కోటా కింద 10 పోస్టులు కేటాయించగా, అదనంగా 20 పోస్టులను మెదక్ జిల్లాకు అలాట్మెంట్ చేసినట్లు వివరించారు. అభ్యర్థుల రవాణా సౌకర్యం కోసం ఉచిత బస్సులు, లైజన్ అధికారులను, పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటలలోపు హైటెక్స్‌కు చేరుకోవాలని సూచించారు.

## నేడు అందోల్‌కు దామోదర రాక

(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాలిటీ ఎంట్రెన్స్లో రహదారిపై రూ. 2 కోట్లతో స్వాగతం బోర్డు కమాన్కు శంకుస్థాపన, రూ. 40 లక్షలతో ఆందోల్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిర్మించిన బస్ షెల్టర్, ఆందోల్ వద్ద కేజీబీవీ పాఠశాలలో రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను, సీఎస్ఆర్ నిధులతో (అరబిందో) గురుకుల పాఠశాలలో నిర్మించిన వెయిటింగ్ హాల్, ప్రారంభించనున్నారు.ఆందోల్ వద్ద రూ.5.75 కోట్లతో ఆర్డీవో కార్యాలయం, నివాస భవనాలకు శంకుస్థాపన, ఐసీడీఎస్ కార్యాలయానికి శంకుస్థాపన, రూ.2 కోట్లతో స్వామి వివేకానంద పార్కులో సుందరీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన, జోగిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.7.23 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, కంపౌండ్ వాల్, వెయిటింగ్ హాల్, కార్యాలయ భవనం, సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన, 5.2.45 కోట్లతో నేరడిగుంటలో పీహెచ్సీ భవనానికి శంకుస్థాపన, రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ కు ప్రారంభించనున్నారు. ఆయా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేశారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్......**

క్లోరిన్ గ్యాస్ కు నష్టపోయిన రైతులు ఆధర్య పడవద్దని ప్రభుత్వ తరపున నష్టపరిహారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోలు గ్రామ శివారులో గల మిషన్ భగీరథ గ్రిడ్ పరిసర ప్రాంతాల్లో సోమవారం 11 గంటల సమయంలో అనుకోకుండా క్లోరిన్ గ్యాస్ వాటర్ లో పంపిణీ చేసే సమయంలో పైపు లీకై క్లోరిన్ గ్యాస్ వెలువడటంతో చుట్టుపక్కల పంట పొలాలపై వాయు రూపంలో వ్యాప్తి చెందింది.వరి పంట ఎండిపోయింది పత్తి పంటలు ముడత పోవడంతో పంట పొలాలు భారీగా నష్టం వాటిల్లింది. రైతుల ఆవేదన మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ హైమావతి నష్టపోయిన పంట పొలాలను,మిషన్ భగీరథ గ్రిడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నష్టపోయిన పంట వివరాలను రైతు వివరాలను తెలుసుకొని అత్యంత పారదర్శకంగా సర్వే చేసి వివరాలను సేకరించాలని డిఏఓ స్వరూరాణి మరియు మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవరు ఆధర్య పడవద్దని అందరికీ న్యాయం జరిగేలా నష్టపోయిన పంటలను అధికారులకు పేరు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాలపై అధికారులకు ఆదేశిస్తామని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం మంజూరు చేస్తామని అన్నారు.మిషన్ భగీరథ గ్రిడ్లో ఎలా ప్రమాదం జరిగిందో పూర్తి వివరాలను మిషన్ భగీరథ ఎస్ ఇ వెంకట్ రెడ్డి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు మిషన్ భగీరథ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అనంతరం మిషన్ భగీరథ కార్యాలయం గేటు ద్వారా నీటిని శుద్ధి చేసి ఏఏ ప్రాంతాల పంపిణీ చేస్తున్నారని విషయాలను అధికారులు కలెక్టర్ కి వివరించారు ప్రజలకు రోజు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ముఖ్యమని వీధి అని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అంతకుముందు నష్టపోయిన రైతులు మిషన్ భగీరథ గ్రిడ్ వద్ద ఆందోళన చేశారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో రాంప్రసాద్ ఏవో గోవిందరాజు ఎం సి చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి దేవి రవీందర్ మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుభ్రత పనులను పరిశీలిస్తున్న కమిషనర్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, బుధవారం తూప్రాన్ పరిధిలోని 10వ వార్డు వెంకటాపూర్ లో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం నిర్వహించారు, పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం 6వ వార్డులో ఇండ్ల చుట్టూ వర్షం నీరు నిలిచిన గుంతలలో బ్లీచింగ్ చల్లడం మరియు ఆయిల్ బాల్స్ వేయడం నిర్వహించారు,మరియు గాయత్రి నగర్ కాలనీలో నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. 12వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించారు, వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు సూచించారు, ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించారు, మున్సిపల్ కమీషనర్ గణేష్ రెడ్డి, వార్డులలో పర్యటించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ మన్నే భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు,

## ఓటర్ లిస్టులో గందరగోళం?

(మొదటి పేజీ తరువాయి..)

ఉండగా, 5,068 ఓట్లు ఉన్నట్లు రికార్డు చూపిస్తోంది. అయితే, వార్డుల వారీగా ఓట్ల సంఖ్యల భారీ తేడాలు కనిపిస్తున్నాయి.

వార్డు వారీగా ఓటర్ల సంఖ్య:

| వార్డు నం. | ఓట్ల సంఖ్య |
|---|---|
| 1 | 360 |
| 2 | 372 |
| 3 | 335 |
| 4 | 386 |
| 5 | 320 |
| 6 | 329 |
| 7 | 327 |
| 8 | 332 |
| 9 | 347 |
| 10 | 368 |
| 11 | 304 |
| 12 | 355 |
| 13 | 547 |
| 14 | 388 |
| మొత్తం: | 5,068 |

ఒకే కుటుంబ సభ్యుల పేర్లు వేర్వేరు వార్డుల్లో చేర్చారని ఆరోపణ.కొంతమంది నాయకుల అనుకూలంగా వార్డుల విభజన జరిగిందని గ్రామస్తుల అసంతృప్తి.కొన్ని వార్డుల మధ్య ఓట్ల వ్యత్యాసం 304 నుంచి 547 వరకు ఉండటం అనుమానాస్పదంగా భావిస్తున్నారు.అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి,అన్ని వార్డుల్లో న్యాయబద్ధంగా సమానమైన ఓటర్ లిస్ట్ రూపొందించాలి.ఓటర్ల సంఖ్యలో వ్యత్యాసాలు లేకుండా పునర్విచారణ జరిపించాలి

## ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం

(మొదటి పేజీ తరువాయి..)

సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పలువురికి చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నైపుణ్యతతో గ్రామీణ మహిళలు సమర్థవంతంగా తమ ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకోగలుగుతారని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్బిఐ తగిన నిబంధనలు రూపొందించి వారిని చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. బ్యాంకు రుణాలు, ఆర్థిక ఉత్పత్తులు, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక రక్షణ, భీమా, పెన్షన్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ రీజనల్ డైరక్టర్ చిన్మయి, జనరల్ మేనేజర్ సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గోమతి, యూనియన్ బ్యాంక్ డీజీఎం

సూర్య

గురువారం 04 సెప్టెంబర్ 2025

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్.. సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి ప్రభుత్వం అందజేస్తుందని ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేస్తున్నామని పేర్కొన్నారు.. 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకీర్ అలీ. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. నారాయణ గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. దాచా సంగమేశ్వర్.. రాజేందర్ గౌడ్.. హరి ప్రసాద్ రెడ్డి.. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్



**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ టేక్మాల్ మండల లో ఉన్న గ్రామాల రోడ్లకు సుమారు 30 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసి పనులు ప్రారంభించబోతుంది అంతేకాకుండా ఎల్లుపేట గ్రామంలో పీహెచ్సీ ఏర్పాటు చేసింది ప్రజలకు ఎప్పుడు ఏది అవసరం ఉన్నా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఏప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి కావలసిన అవసరాలు అనుక్షణం స్పందిస్తూ నాడు కానీ మండల టిఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు చేసిన ఏమి జరగదని పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు ఏం చేశారని ఒక్కసారి తెలుసుకోవాలని అన్నారు. ఎప్పుడు చూసినా ఏదో ఒకటి ఆరోపణ పెట్టడం తప్ప నిజం మాట్లాడితే ఏమైనా పోతుందా మీరు మాట్లాడకుండా పర్లేదు కానీ పనికిరాని మాటలు మాట్లాడవద్దని అన్నారు. యూరియా ప్రజలకు టేక్మాల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపుల్లో ఇంకా నిలువ ఉంది అవసరమైన వాళ్ళు తీసుకెళు న్నారు ఎందుకు కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అది చేయడం సరికాదని రమేష్ అన్నారు అదేవిధంగా అందోల్ నియోజకవర్గం లో గత పది సంవత్సరాలుగా ఏమి జరిగింది ఇప్పుడు ఏం జరుగుతుందని ప్రజలకు అన్నీ తెలుసని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెబుతారు చూద్దామని హెచ్చరించారు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కన్నులకు కట్టినట్టుగా కనిపిస్తుంది బి ఆర్ఎస్ ప్రభుత్వం. ఎప్పుడు వారి సొంత లాభాల కోసం పనిచేస్తుందని అన్నారు ప్రజల కోసం పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు పదవులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తూ ఉంటే ఎందుకు మీకు కనులు చూస్తూ ఉండలేకపోతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ. ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి. మాణిక్యన్ .యాస్సుబ్. పులి సత్యం. శ్రీధర్ చారి. భూమి రెడ్డి. మహేష్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. యాదయ్య. కిష్టయ్య. పాపయ్య. శేఖర్ రెడ్డి అవినాష్ రవి సేవాలాల్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# కవిత ఆరోపణలు అసత్యాలు, అపోహలు



## చింతా ప్రభాకర్, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే

**సంగారెడ్డి. సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత చేసిన ఆరోపణలు పూర్తిగా ఆధారరహితమైనవి. వాస్తవాలు వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం చేసినవే. పార్టీ స్థాపననుంచే కేసీఆర్ వెంట2001లో టీఆర్ఎస్ స్థాపన దగ్గరినుంచే హరీశ్ రావు కేసీఆర్ గారి వెంట నీడలాగా ఉన్నారు. జలదృశ్యం కార్యాలయంలో పార్టీ జెండా, కార్యక్రమాలు, ఉద్యమాలన్నింటిలో ఆయనే ప్రధాన పాత్ర పోషించారు.కేసీఆర్ ఆదేశమే ఆయనకు ధర్మంఉద్యమ కాలంలో ఎన్ని సార్లు రాజీనామా చేయమన్నా ఎటువంటి సందేహం లేకుండా చేశారు. ఒక క్రమశిక్షణ గల సైనికుడిలా ఆయన కేసీఆర్ ఆదేశాలను అమలు చేశారు. విభాగాలన్నింటిలో సమర్థత నీటిపారుదల, ఆరోగ్య, ఆర్థిక శాఖలు ఏవి ఇచ్చినా ఆయన అంకితభావంతో పని చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో పూర్తి చేయడంలో కీలక పాత్ర వహించారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాల రేషన్ బియ్యాన్ని మునిపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయ వాడ నుంచి గుజరాత్ కు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఓ లారీని తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుండా 300క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పట్టు బడిన 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం తోపాటు లారీ ని సీజ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సదరు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

# గణనాథులను దర్శించుకున్న... మాజీ మున్సిపల్ చైర్మన్

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**




అమీన్ పూర్ పురపాలిక పరిధిలో ఏర్పాటు చేసిన గణపయ్య మండపాలను, దర్శించుకొని ప్రత్యేక పూజలు, నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి,ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా లింగమయ్య కాలనీ లో ఏర్పాటు చేసిన గణపయ్య దర్శన భాగ్యంతో అమీన్పూర్ మున్సిపల్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథులను, కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో చదువు మల్లేష్, ఆంజనేయులు, ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టం అమలులో నిర్లక్ష్యం

**సంగారెడ్డి, కలెక్టరేట్ మేజర్ న్యూస్:**

సంగారెడ్డి మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం



జరుగుతోందని సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ ఆరోపించారు.జూలై 19న బైపాస్ రోడ్‌లోని సర్వే నం. 374లో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణ అనుమతులు ఇచ్చారనే అంశంపై సమాచారం కోరగా, టౌన్ ప్లానింగ్ అధికారులు "థర్డ్ పార్టీ ఇన్ఫర్మేషన్" అంటూ తప్పించుకున్నారని తెలిపారు. ఆగస్టు 18న మున్సిపల్ కమిషనర్‌కు మొదటి అప్పీల్ చేసినా, విచారణ జరపకుండా అరకొర సమాచారం ఇచ్చారని ఆయన మండిపడ్డారు.కమిషనర్ సంతకం లేకుండానే తప్పుడు సమాచారం అందించారని ఆరోపించిన శ్రీధర్, "సమాచార హక్కు చట్టం వచ్చి 20 ఏళు అయినా, సంగారెడ్డి మున్సిపాలిటీలో అధికారులు చట్టాన్ని పట్టించుకోవడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం" అన్నారు.ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరుతూ "మున్సిపాలిటీలో ఆర్‌టీఐ చట్టం అమలు పరిస్థితులపై సమీక్ష జరిపి, సంబంధిత అధికారులకు కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. దరఖాస్తుదారులకు పూర్తిస్థాయి సమాచారం అందేలా చూడాలి" అని విజ్ఞప్తి చేశారు.

# కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శాంతినగర్ ఎస్ పి ఎస్ ఆర్ అపార్ట్మెంట్లోని వినాయక మండపంలో మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పార్వతి లక్ష్మి అర్చన మమత సత్యవాణి మమత సునంద మరియు కాలనీ మహిళలు పాల్గొన్నారు

# రెస్టారెంట్ ప్రారంభం




సదాశివపేట పట్టణంలో కుబేర రెస్టారెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో కొత్తగా ప్రారంభమైన కుబేర రెస్టారెంట్ స్థానిక ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రెస్టారెంట్ వ్యాపారం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన్న, హెూటల్ యజమానులు మఠం శ్రీశైలం స్వామి,గౌండ్ల రాజు గౌడ్, సూరారం పవన్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ గురుకులన్నీ పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్

**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ పరిధిలోని మినీ గురుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో సంగ్రామ్ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ బుధవారం అకస్మకంగా తనిఖీ చేశారు పాఠశాల రిజిస్టర్ వంటగదిని పరిశీలించి త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని మురికి కాలువలను శుభ్రం చేయాలని సూచించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కల్హేర్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ రాపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన సందర్భంగా బుధవారం రాపర్తి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు కల్పన జనార్ధన్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఇల్లు అనేది ఒక పెద్ద కల అలాంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు గ్రామ గ్రామాన మరియు తండలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా 5 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందని గతంలో వైయస్సార్ మరియు మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఇండ్లు మంజూరైనవని మరల ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నేను ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాతనే ఇండ్లు మంజూరైనవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో ప్రజలను మోసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామని చెప్పి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కల్పన కి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే మొత్తం ఐదు లక్షల రూపాయల నగదు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట హౌసింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులు మండల ఉన్నతాధికారులు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాపర్తి గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను లైసెన్స్డ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి. ఏ .ఐనేష్.

## మొదటి విడత శిక్షణలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్ లు అందజేత.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

తెలంగాణ ప్రభుత్వం నూతన రెవెన్యూ సంస్కరణలలో భాగంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సర్వేయర్లకు సంబంధించిన స్థానం కల్పించిందని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేయర్లకు పెద్ద ఎత్తున అవకాశం ఇవ్వడం జరుగుతుందని మొదటి విడత ఉత్తీర్ణులైన సర్వేర్లు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . భూములకు సంబంధించి క్రయవిక్రయాలు జరిగిన లేదా ఇతర ఎలాంటి లావాదేవీలు జరిగిన సంబంధిత భూములకు సంబంధించి సర్వే, సర్వే మ్యాప్ లను ఆధారంగా చేసుకుని ఇక మీదట భూభారతి చట్టంలో జరిగేలా ప్రభుత్వం నూతన చట్టం తీసుకువచ్చింది అన్నారు. దీంతో సర్వేయర్లకు, లైసెన్స్ సర్వేయర్లకు అనేక అవకాశాలు ఏర్పడతాయన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను లైసెన్స్డ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తప్పులకు అవకాశం లేకుండా భూములకు సంబంధించిన కొలతలు మ్యాపులను రైతులకు అందించాలని సూచించారు. శిక్షణలో ఉత్తీర్ణులు కానీ సర్వేయర్లకు ఈనెల 13 ,14 తేదీలలో మళ్లీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఎం రాజు, శ్రీనివాస్, బిక్షపతి, రుహుల్ల, కార్యాలయ సూపరింటెండెంట్ ఇందిరా ట్రైనింగ్ సర్వేయర్లు పాల్గొన్నారు.



## బాలికల భవిష్యత్ రక్షణలో

# ప్రభుత్వ చట్టాలు కీలకం




### డీడబ్ల్యూఓ లలితా కుమారి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

మహిళలు, బాలల రక్షణలో ప్రభుత్వ చట్టాలు కీలకమని, బాలికల విద్య, భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. లలితా కుమారి అన్నారు . పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో భాగంగా మంగళవారం జహీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో పిసిపిఎన్డీటీ చట్టం, పొక్సో చట్టం, గృహ హింస చట్టం, పోష్ చట్టం బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. లలితా కుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . మహిళలు, బాలల రక్షణలో ప్రభుత్వ చట్టాలు కీలకమని, బాలికల విద్య, భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చట్టం ప్రకారం లింగ నిర్ధారణ నిషేధమని, దానిని అరికట్టడంలో అందరూ కట్టుబడి ఉండాలని,అన్నారు . పొక్సో చట్టం బాలలపై లైంగిక దాడులను అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని, గృహ హింస మరియు పోష్ చట్టాలు మహిళలకు బాలికలకు రక్షణ కల్పిస్తున్నాయని,
బాల్య వివాహాల నివారణ సమాజం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అదే విధంగా, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. బాలికల రక్షణ, విద్య, సాధికారతకు కట్టుబడి ఉంటామని అంగీకరించారు. డీడబ్ల్యూఓ గారు చిరకపల్లి 2 అంగన్వాడీ సెంటర్ను సందర్శించి, జరిగిన సెక్టార్ మీటింగ్లో అంగన్వాడీ టీచర్లతో సమావేశమై పౌష్టికాహారం పంపిణీ, గర్భిణీ స్త్రీల, బాలల ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. అనంతరం చిరాగ్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో అంజమ్మ , మెడికల్ ఆఫీసర్ సోయల్ , జిల్లా సమన్వయకర్త పల్లవి, అంగన్వాడీ టీచర్లు , ఆశలు, సూపర్వైజర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ భవన ప్రారంభం




**కంది మేజర్ న్యూస్.**

కంది మండలంలోని ఇంద్రకరణ్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లామ్ టఫ్ కంపెనీ సౌజన్యంతో నిర్మించిన నూతన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ భవన సముదాయాన్ని మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్ కుమార్ మెహతా, కమలేష్ మెహతా చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అతిథులందరూ గుర్తుగా మొక్కలు నాటారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు ఠాకూర్ ఉదయ్ సింగ్. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథులుగా జిల్లా పారిశ్రామిక కేంద్ర మేనేజింగ్ డైరెక్టర్, కంది మండలం స్పెషల్ ఆఫీసర్ తుల్జా నాయక్, మండల విద్యాధికారి జోగప్ప, డిసిఇబి ఇన్చార్జి లింభాజీ, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ సిద్ధారెడ్డి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ "వచ్చే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషించనుంది. విద్యార్థులు సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలి" అన్నారు. లామ్ టఫ్ కంపెనీ అందించిన సౌకర్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి లామ్ టఫ్ కంపెనీ యాజమాన్యం విద్యార్థులకు యూనిఫార్ములు, షూస్, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ వసతులను సద్వినియోగం చేసుకుని పాఠశాలకు పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను పిలుపునిచ్చారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం

**మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో సూర్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ , హనుమాన్ యూత్ ముదిరాజ్ మండపాల వద్ద అన్నప్రసాదం నిర్వహించారు, ప్రతిష్ఠించిన వినాయక మండపం లో బుధవారం విశేష పూజాకార్యక్రమాలు కొనసాగాయి.నవరాత్రి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. ప్రజలు ఈ అన్నప్రసాద పంపిణీలో అశేషంగా హాజరయ్యారు.గత ఎనిమిది రోజుల నుంచి మండపం వద్ద ఉత్సవ నిర్వాహకులు నిర్విఘ్నం గా గణనాథునికి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. శనివారం గణేశ్ విగ్రహ నిమజ్జనోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు శివశంకర్ గౌడ్, రామస్వామి, మున్సిపాలిటీ సిబ్బంది టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, విష్ణు, అకౌంటెంట్స్ శ్రీనివాస్, ప్రహ్లాద్, కుమార్, బుద్ధ ప్రశాంత్, చెరుకు మైపాల్ రెడ్డి, ఆకలి మల్లేష్, జానీ, అశోక్, నాని వెంకట్, తదితరులు పాల్గొన్నారు,

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య

**కొడిపల్లి మేజర్ న్యూస్ :**



తల్లిదండ్రుల సంసార విషయంలో తరచూ గొడవలు పడుతుండడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన బండల మైసయ్య, అతని భార్య శమంత, తరచూ గొడవలు పడుతున్నారని ఈ క్రమంలో ఈ నెల 2వ తేదీ మంగళవారం రోజు సాయంత్రం ఇంటి బయట తల్లిదండ్రులు గొడవ పడుతుండగా వారి కూతురు బండల అక్షిత (21) తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మీరు ఎందుకు గొడవ పడుతున్నారని ఎంత వాదించినా వినకపోవడంత ఇంట్లోకి వెళ్లి తన చున్నీతో ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకుంది. కొద్దిసేపటికి తల్లిదండ్రులు ఇంట్లోకి వచ్చి చూసేసరికి కూతురు అక్షిత ఉరివేసుకొని ఉంది. కొన ఊపిరితో ఉన్న అక్షితను వారు కిందికి దింపారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అక్షిత కొద్దిసేపటి తర్వాత ఇంట్లోనే మరణించింది. మృతురాలి తండ్రి మైసయ్య బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోస్టుమార్టం నిమిత్తం అక్షిత అమృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు:

**కొల్చారం మేజర్ న్యూస్.**



కొల్చారం మండల కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో నీ గణనాథుడు నిమజ్జనానికి బయలుదేరి వెళ్ళాడు ఏడు రోజులు భక్తులు తమ శక్తి మీరా పూజలు జరిపించి ఏడవ రోజు పూజ అనంతరం నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు చిన్న పెద్ద అనే లేకుండా నిమజ్జన వినాయక వాహనాలు అందంగా అలంకరించి సంప్రదాయ దుస్తులు ధరించి డీజే చప్పుడుతో చిన్న పిల్లల ఆటపాటలతో విద్యుత్ క్రాంతి దీపాలతో నృత్యాలు చేస్తూ గణేషన్ కి ఘనంగా గంగమ్మ ఒడికి చేర్చారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు శివకుమార్ గౌడ్ సత్యనారాయణ వనమాల అనిల్ కుమార్ అశోక్ గౌడ్ వర్కల చంద్రశేఖర్ రేగళ్ల నితిన్ వనమాల సాయి చరణ్ సూరజ్ గౌడ్ వినూత్న మనస్విని వైష్ణవి అక్షిత తదితర చిన్న పిల్లలు ఆటపాటలతో ఆనందాలు వ్యక్తం చేసి నాయక నిమజ్జన వేదికలో ఘనంగా నిర్వహించారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి :

**కొడిపల్లి మేజర్ న్యూస్ :**



కొడిపల్లి మండల కేంద్రంలో గల పి ఎన్ జి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మంగళవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వినాయకుని వద్ద నియమనిష్టలతో పూజలందుకున్న వినాయకుని వద్ద భక్తుల రద్దీ నెలకొంది. తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న గణేశుడు 9వ రోజు నిమజ్జనం ఉన్నందున 9 రోజులలో ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ప్రతియేటా జరుగుతుంది.మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.అనంతరం శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్, శేఖర్, ప్రవీణ్, రాజు, ధన్ రుత్ ఉన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు సందర్శించి, గణనాథుని ప్రత్యేక దర్శనం చేశారు.ఈ సందర్భంగా ఎల్.ఐ.జీ బ్రిలియంట్ స్కూల్ సమీపంలోని పార్కు మరియు ఫెన్సింగ్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి మహాగణపతి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు విశేషంగా పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



# ఉచిత వైద్య శిబిరం

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రం ,దర్గా షరీఫ్ ఆస్థాన్ ఫంక్షన్ హాల్లో, ఐదు సెప్టెంబర్ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఉచితమెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు, మిలాది కమిటీ వట్పల్లి వారు తెలియజేసినారు. శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు ,నరాల సంబంధిత వ్యాధులు, జనరల్ ఫిజిషియన్, (అమేదా హాస్పిటల్ పటాచెరువు) వైద్య బృందం వారు పరీక్షించెదరు. ఈ అవకాశమును వట్టిపల్లి మండల ప్రజలు వినియోగించుకోగలరని ,మిలాధి కమిటీ వట్పల్లి వారు కోరుచున్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మల్కాపూర్ శివారులోని మంజీరా పైప్ లైన్ ఉన్న రోడ్డు మంజీరా పైప్ లైన్ డామేజ్ తో చాలా ఇబ్బందికరంగా అయింది సుమారుగా 400 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నందున పైప్లైన్ రోడ్డు ఇరువైపులా చాలా పిచ్చి మొక్కలు చాలా గుంతలుగా రాకపోకలకు వ్యవసాయ దారులకు ఇబ్బందికరంగా ఉన్నందున మల్కాపూర్ శివారులో రెండు కిలోమీటర్ల మేరకు మజీర పైప్లైన్ రోడ్డు నందున రోడ్డు చాలా గుంతలు కావడం పోయే రైతులకు కనీసం ఎడ్ల బండ్లు మోటార్ సైకిల్ పోలేని పరిస్థితి కావడంతో ఈ పరిస్థితిని మజీర ఫిల్టర్ బెడ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ సార్ ని కలవడం జరిగింది . ఆయన స్పందించి జనరల్ మేనేజర్ కు చెప్పి చేపిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ డి అనిల్ . యువ నాయకులు మామిడిపల్లి అనిల్ కుమార్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి. మంగలి ఈశ్వర్. కే దేవయ్య జి ఏసయ్య ఈ తిమోతి పి మల్లేశం . ఈ మల్లయ్య కే సంజీవులు జి విజయరావు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని ఉషా కిరణ్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద నవరాత్రులలో భాగంగా భక్తులందరికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉషాకిరణ్ యూత్ సభ్యులు పులిమామిడి రాజును ఆహ్వానించగా వారు విచ్చేసి వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, ఆ ఆది దేవుడు గణపతి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని, సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరిని గణనాతుడు చల్లగా చూడాలన్నారు. ఈ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నటు వంటి మండపం కార్యకర్తలను పులి మామిడి రాజు అభినందించారు. ఆ గణనాతునికి వివిధ రకాల నైవేధ్యాలను సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్నప్రసాద వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ సభ్యులు నీలి శ్రీనివాస్, వెంకటేశం, చీలం సురేష్, రాగం అనిల్, గుణాకర్, కె. ప్రవీణ్, వెంకట్, సతీష్, వేణు, శివ, సి.హె చ్. అనిల్, ప్రకాష్, వినయ్, రవి, సుధాకర్, సిద్దు, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పవన్, దీపక్ బజాజ్, మాణిక్యం, బామిని రవి, కర్చర్ల హరీష్ కుమార్, తాలెల్మ రాము, నర్సింలు గోల్డ్ స్మిత్, బగిలి విష్ణు, యాదగిరి, మనోజ్, బండి రాజు, భూషణం, అఖిల్, ప్రవీణ్ మొదలగు వారు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతంగాన్ని ఆదుకోవాలి!

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రాజయ్య



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గత కొద్ది రోజుల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వ ఆదుకోవాలని సంగారెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలంలోని గోటిలగుట్ట తాండలో పంట పొలాలను సందర్శిస్తూ.. ఇలాంటి లాభ సాటి లేని వ్యవసాయం చేస్తున్న రైతులు ఆరుగాలం కష్టపడి పండించినటువంటి పంట చేతికి వచ్చే దశలోనే వర్షాల కారణంగా సుమారు 30 ఎకరాలు పత్తి పంట పూర్తిగా నీట మునిగడంతో ప్రకృతి రైతులను మరింత అప్పుల్లో నెట్టేసింది. అటువంటి రైతులను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ పంట ఎంత నష్టపోయారు అని రాతపూర్వ రైతులను గుర్తించి ఎకరానికి 25వేల రూపాయలను వెంటనే వారికి అందిస్తూ భరోసాగా నిలబడాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వెంకన్న,కిషన్, రైతులు రవి,సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి




## ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, కలెక్టరేట్ మేజర్ న్యూస్:**

సైబర్ నేరాల నుండి బయటపడటానికి అవగాహన ఒక్కటే మార్గమని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ పేర్కొన్నారు. బుధవారం "సైబర్ జాగ్రుకత దివాస్" సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎల్లేంకి డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఏ చలాన స్కామ్‌లు, ఫేక్ ప్రొఫైల్ స్కామ్‌లు, కస్టమర్ సర్వీస్ (ఆన్లైన్ బుకింగ్స్) స్కామ్‌ల గురించి వివరించారు. ఆర్‌టీఏ చలాన పేరుతో పంపే ఏపీకే ఫైల్ లింకులు ఓపెన్ చేయకూడదని, ఫేక్ ప్రొఫైల్‌ల ద్వారా పోలీసు, కస్టమ్స్ అధికారులమని చెప్పి వచ్చే కాల్‌లు, వీడియో కాల్‌లు నమ్మరాదని హెచ్చరించారు. అలాగే ఆన్లైన్‌లో కస్టమర్ కేర్ నెంబర్లు సెర్చ్ చేస్తే మోసగాళ్లు తప్పుడు నెంబర్లతో సంప్రదించి మోసం చేస్తారని తెలిపారు. "అత్యాశకు పోకండి. అమాయక ప్రజల బలహీనతే సైబర్ నేరగాళ్ల బలం" అని డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో కొత్త పద్ధతుల మోసాలు పెరుగుతున్నాయని, అప్రమత్తంగా ఉంటేనే రక్షించుకో గలమన్నారు. సైబర్ నేరాలకు గురైతే 48 గంటల్లోపు 1930 నంబర్‌కు కాల్ చేయాలని, లేదా www.సైబర్‌క్రైమ్.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సర్దార్, కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

**సంగారెడ్డి, కలెక్టరేట్ మేజర్ న్యూస్.**




సంగారెడ్డి నియోజకవర్గంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మొత్తం 20 సమస్యలను వివరించిన ఎమ్మెల్యే, ఇటీవల కురిసిన వర్షాల వల్ల మున్సిపాలిటీల్లో రోడ్లు, కాల్వలు దెబ్బతిన్నాయని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. అలాగే టి యు ఎఫ్ ఐ డి సి కింద మంజూరైన పనులను వేగవంతం చేయాలని, నీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఫసల్వాడి డబుల్ బెడ్‌రూం కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 2.17 కోట్ల ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా సంగారెడ్డి బైపాస్ రోడ్డు నత్త నడకన కొనసాగుతున్నది పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు వీలైనంత తొందరలో పూర్తి చేయాలని అన్నారు. మల్లెపల్లి%-%హరిదాస్‌పూర్ రోడ్డులో తెర్పోల్ గ్రామంలో డ్రైనేజీ పనులకు కూడా ప్రతిపాదనలు ఇచ్చారు. సదాశివపేటలో ఫెయిర్ ప్రైస్ షాపుల రేషనలైజేషన్ అవసరమని, అధిక కార్డు హోల్డర్ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త షాపుల ఏర్పాటు కూడా అవసరమని ప్రతిపాదించారు. కంది మండలం బేగంపేట గ్రామంలో మత్స్యకారుల సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 40 శాతం లబ్ధిదారుల ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సూచించిన లేఖను కూడా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, అక్బర్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# డంపు యార్డు తరలించకుంటే ఉద్యమిస్తాం

## గాంధీనగర్ కాలనీవాసులు ప్లకార్డులు పట్టి ధర్నాకు దిగిన కాలనీవాసులు



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ సమీపంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు ముక్తకంఠంతో ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పార్టీల నాయకులు కాలనీవాసులతో కలిసి బుధవారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... కాలనీ సమీపంలోనే డంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నట్లు వాపోయారు. చెత్త పోగు చేస్తుండడంతో స్థానికంగా దుర్గంధం వెలబడుతోందని దీంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు అనారోగ్యాలకు గురవుతున్నారని చెబుతున్నారు. డంపు యార్డును ఇక్కడి నుంచి తరలించాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యమన్నారు. తమ బాధలను పట్టించుకునే వారు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే డంపు యార్డు సమస్యతో గతంలో మూడ్చ వ్యాధితో ఓ వ్యక్తి డంప్ యర్డు వద్ద ప్రాణాలు కోల్పోయిన సంగతి గుర్తు చేశారు. అదేవిధంగా పొగవుతున్న చెత్తతో స్థానికంగా దోమలు వృద్ధి చెంది ఓ యువకుడికి దోమకాట్లతో ఇబ్బందికి గురి చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయని వీటిని అన్నిటిని గమనించి తక్షణమే డంపు యార్డును ఇక్కడి నుంచి మరో చోటుకు తరలించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేనిపక్షంలో కాలనీవాసులకు మద్దతుగా నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరతీస్తామని అధికారులను హెచ్చరించారు. కాగా మున్సిపల్ అధికారులు డంపు యార్డ్ తరలింపు త్వరలోనే జరుగుతుందని నచ్చ చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పోలీసులు జోక్యంతో కాలనీవాసులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్ చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు రాజు, కాలనీవాసులు, టిఆర్ఎస్ నాయకులు రత్నం, యాదగిరి, స్థానికులు బస్వరాజ్, అశోక్, మాజీ వార్డ్ మెంబర్లు టి. భాస్కర్, శారద, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల కోసం ఎల్లప్పుడూ సిద్ధం....

**గుమ్మడిదల మేజర్ న్యూస్**




గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం కొరకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో వైకుంఠ రథాన్ని, మరియు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో నూతన బస్ స్టాప్ కు శంకుస్థాపన, మరియు వైకుంఠ రథాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను, పేదలకు వైద్య సేవలు అందించేలా కృషి చేస్తున్నాను, చదువుకో లేని విద్యార్థులకు సహాయం చేస్తున్నాను, నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాను, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాను, నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలు విని పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,హనుమంత్ రెడ్డి ,తుప్పాకుల రాజు ,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**



వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు మంగళవారం మునిగేపల్లి చౌరస్తా వద్దా వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు తమ వెంట వాహన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని సూచించారు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు

## వట్టిపల్లి మండల నూతన ఎంఈఓగా నియమితులైన (రంజన్ కుమార్)

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలము, ఇప్పటివరకు యంఈవోగా పనిచేసిన గోవిందు రెడ్డి పదవీ విరమణ పొందినారు. నేడు నూతన యంఇవోగా రంజన్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టినారు. మరవెల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పి నాగిరెడ్డి పదవీ విరమణ పొందినారు. వారి స్థానంలో శ్రీమతి సాయిలీల బాధ్యతలు చేపట్టినారు. ఎంఈఓ రంజన్ కుమార్ ను ,శ్రీమతి సాయిలీలను ,పిఆర్టియు టీఎస్ వట్టిపల్లి మండల శాఖ తరఫున సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసి, శాలు వ, పూలమాలతో సత్కరించినారు. రంజన్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని అధ్యాపక బృందముతో ,ప్రజలతో కలిసిమెలిసియుండి విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతానన్నారు విద్యాభివృద్ధి ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు అధ్యాపకులు ,సిద్దేస్వర్, స్టీవెన్సన్ సాంగ్, మురళీధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అత్యాశ మోసానికి దారితీస్తుంది




## అదనపు ఎస్పీ మహేందర్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**
అత్యాశ కు పోయి ఆన్ లైన్ మోసాల బారిన పడవద్దని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్ అన్నారు . బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా భద్రత,సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చరవాణి లో గుర్తు తెలియని లింకులు ఓపెన్ చేయడం సరికాదన్నారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై షీ టీం ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. అంతేకాకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారి కోసం షీ టీం కు సంబంధించిన ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. ఇటీవల కొంతమంది మహిళలను వేధిస్తున్న వారిని షీ టీం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కటకటాలకు పంపారని గుర్తు చేశారు. ఆకతాయిలను ఆట కట్టిస్తుందని అన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కొని జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే యువత డ్రగ్స్, సిగరెట్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్రబోస్,షీటీం ఏఎస్ఐ వెంకటయ్య, ప్రమీల,డ్రగ్స్ నిర్మూలన అధికారి సతీష్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# లడ్డూ వేలం 1,00,116 రూపాయలు



**రామాయంపేట మేజర్ న్యూస్**
రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సగర గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూ వేలం పాట రికార్డు స్థాయిలో జరిగాయి.ఈ వేలం పాట లో అందుగుల ప్రశాంత్ మొదట రూ.60,000కు పాడగా, వగ్గు కుమార్ సాగర్ రూ.1,00,001. ఒక్క రూపాయికి పాడారు.చివరగా చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన డ్యాపా శిరీష బాబు దంపతులు రూ.1,00,116 రూపాయలకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు సగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు: శ్రీకాంత్ సాగర్, కృష్ణ సాగర్, కుమార్ సాగర్, చింటూ సాగర్, శ్రీను సాగర్, వంశీ సాగర్, అజయ్ సాగర్, పవన్ సాగర్, స్వామి సాగర్, రమేష్ సాగర్, సాయి సాగర్ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జనానికి సిద్ధమవుతున్న భారీ గణనాథుడు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ రెండో వార్షికోత్సవంలో భాగంగా భారీ గణనాథుని ప్రతిష్టించుకోవడం జరిగింది. ప్రతిరోజు ఆ వినాయకునికి దూపదీప నైవేద్యాలతో పూజలు అందిస్తున్నామన్నారు. రేపు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ వినాయకుని నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సారి ట్రస్సు డిజె సౌండ్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని సాంప్రదాయ పద్ధతి నృత్య ప్రదర్శన మధ్య నిమజ్జన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, ప్రణయ్ గౌడ్, మావురంరాజు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బండారి ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించిన మోహన్ నాయక్..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జాల భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కిలో బియ్యం అందించారు.అలాగే చల్మెడ గ్రామానికి చెందిన కంపె ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి 5వేల తో పాటు 25 కిలో బియ్యాన్ని అందించారు. అనంతరం నిజాంపేటలోని మాల గల్లీలో వీధిలైట్లు లేక అంధకారంలో ఉంటున్నామని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి నవతెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, తీసుకెళ్లగా వెంటనే స్పందించి గల్లీకి 4 ఎల్ఈడీ లైట్లు అందించడం జరిగింది. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంల నిరుపేదలకు ఆర్థిక సహాయాలు అందిస్తున్న మోహన్ నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్, ముత్యం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాటబాబు, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, బాజా రమేష్, బొమ్మన మల్లేశం, శ్రీనివాస్,గరుగుల శ్రీనివాస్,సుధాకర్,రాజు నాయక్,బాబు నాయక్,కాకి రాజయ్య ,తుమ్మల రమేష్, కాకి శీను,ఉన్నారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపం... ఉరివేసుకొని మహిళ దుర్మరణం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో నివాసం ఉంటున్న బొప్పూడి శివ పార్వతి (31) కుటుంబ సమస్యలతో మనస్థాపం చెంది, తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలి తల్లి మేఘమాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న అమీన్ పూర్ పోలీసులు, మృతదేహాన్ని పటాన్ చేరు మార్చురీకి తరలించారు.

### రైతులకు ఇచ్చిన ఆనాటి ఎమ్మెల్యే అధికారుల

# హామీలు ఏమయ్యాయి



**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండల గ్రామంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుల ఆనాటి గవర్నమెంట్ లో వేసిన రోడ్డు నిర్మాణంలో అప్పాజీపల్లి గ్రామానికి చెందిన పట్టా భూములు గవర్నమెంట్ తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టింది దీనికి స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మండల ఎంఆర్ఓ జిల్లా అధికారులు తమకు చెందినటువంటి పట్టా భూముల్లో నూతన రోడ్లో పోయిన కారణంగా పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి నూతన కల్పించే విధంగా చర్యలు తీసుకొని పక్కనే ఉన్న పాత రోడ్డు స్థానిక రైతులు కు చెందే విధంగా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఇప్పుడు వచ్చిన కొత్త గవర్నమెంట్ ఎమ్మెల్యే మారడంతో తమకు ఇచ్చిన హామీలపై రైతులు అన్యాయం అయిపోతున్నారు దీనికి మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి సెవెన్ సిక్స్ ఫైవ్ డి పక్కన ఉన్న భూములు కూడా కోల్పోయిన దీంతో మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామ రైతులు రాస్తోరోకో చేశారు. తమకు న్యాయం చేయాలని జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగార మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మాణం కోసం గతంలో సుమారు 40 కుటుంబాలు కలిసి 30 గుంటలకు పైగా భూమిని ఇచ్చామని తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల వద్ద మూలమలుపును సరి చేస్తూ జాతీయ రహదారి నిర్మించడానికి తాము భూములు ఇచ్చామని పేర్కొన్నారు. దీనికి బదులుగా అప్పటి ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి వంపు తిరిగిన పాత రోడ్డును తమను సాగు చేసుకోమని చెప్పారన్నారు. రెండు రోజులలో పాత రోడ్డు కు సంబంధించిన పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు తమకు ఎటువంటి ధ్రువపత్రాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రెవెన్యూ సిబ్బంది ఆ పాత రోడ్డుపై ప్రభుత్వ బోర్డు పాతుతున్నారని మండిపడ్డారు. తాము కోల్పోయిన స్థలాన్ని తమకు తిరిగి ఇప్పించి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

## దాదా హాజత్ ఉర్సు ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ :**

- సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేస్తున్నా పీఠాధిపతి



పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు దాదా హాజత్ 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 80వ సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు కుల మతాలతకు అతీతంగా వేలాది మంది భక్తులు హాజరౌతారు. ఉత్సవంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు. ఎంతో పవిత్రత కల్గిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. 06వ తేదిన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మై ఫీల్ సమ, అన్నదాన కార్యక్రమం ఉంటుదన్నారు. ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, కీ.శే. శ్రీ తోపాజి ఈశ్వరయ్య, పద్మావతి జ్ఞాపకార్థం వారి పుత్రుడు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. విగ్రహాన్ని ఆవిష్కరించిన చైర్మన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ " సావిత్రిబాయి పూలే జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. తాను ఈ కాలేజీలో చదివి ఈ స్థాయికి వచ్చానని ప్రతి ఒక్కరు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ విద్యలో ప్రణాళికాబద్ధత ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని పేర్కొన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తన తల్లిదండ్రుల ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకువచ్చింది అని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థినులలో చైతన్యం కలిగిస్తుందని తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా ప్రజాసేవలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, వేసవిలో ఉచితంగా మంజీరా నీరు పంపిణీ చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘాల కార్యదర్శి కూన వేణుగోపాల్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి గోవిందరాజు, కళాశాల ప్రిన్సిపల్ సునీత, కళింగ కృష్ణకుమార్, తోపాజి తేజోవతి, తోపాజి హరీష్, మ్యాడమ్ రాధాకిషన్, జూలకంటి బుచ్చిలింగం, కటుకం విజయ్, కొంపల్లి విద్యాసాగర్, అనుముల సంతోష్, నామా భాస్కర్, ఇరుకుళ్ల ప్రదీప్ కుమార్, ఆమేటి మహేందర్, మిరియాల పాండురంగం, రాచర్ల ప్రసాద్, చంద్రిక కరుణాకర్, సుధాకర్, గంగేరి శ్రీహరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజుల సత్తా ముగింపు మరియు గజ స్థంభం స్థాపన

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మాటూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ లో ఎడు రోజుల సప్త ముగింపు మరియు గజ స్థంభం స్థాపన చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు వాళ్లకి ఆంజనేయ స్వామి చల్లగా చూసుకోవాలని మరిన్ని కార్యక్రమం చేసుకోవాలని దైవ సాక్షిగా కోరుకుంటున్నాం పూజలు నిర్వహించే గ్రామ పెద్దలు సదాశివ పటేల్ సంగమేశ్వర్ పటే ఈశ్వర్ పటేల్ సిద్దన్న పటేల్ హనుమన్న పటేల్ శ్యామన్న పటేల్ శంకరప్ప పటేల్ తాజా మాజీ ఉప సర్పంచ్ సంగన్న శ్రీశైలం పటేల్ చాకలి లింగన్న వడ్ల మచ్చంధర్ రాజు రెడ్డి నాగరాజు పటేల్ ప్రశాంతు సిద్ధారెడ్డి నరసింహారెడ్డి తెలుగు పండరి చాకలి రాజు తెలుగు శివకుమార్ శివారెడ్డి మంగలి అశోక్ తెలుగు రాజు హనుమాన్ మందిరం ఎడు రోజుల సప్త ముగింపు లో భాగంగా గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద అన్నదానం నిర్వహించి భజన పాటలతో భక్తి పర్వశం తొ గ్రామంలోని ప్రతి ఒక్కరు సోదరా భావంతో సప్త నిర్వహించారు ఈయొక్క కార్యక్రమం లో హనుమాన్ మందిరం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు సోదరా సోదరి మనులు భారీగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిచారు

# లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**




మండల కేంద్రమైన రాయికోడ్ లో రైతు వేదిక వద్ద నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం నాడు పంపిణి చేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, డీసీఎంఎస్సి మాజీ చైర్మన్ సిద్ధన్న పటేల్, నాయకులు బస్వ రాజ్ పటేల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విదర్శన్ రెడ్డి, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో యువకుడి మృతి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో ఉన్న ఓ కోళ్ల ఫారం లో కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందాడు. రూరల్ ఎస్సై రాజేష్ తోపాటు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి కోళ్ల ఫారం లో వరంగల్ కు చెందిన ఆవుల రాజు (26) భార్య పిల్లలతో కలిసి వచ్చి కోళ్ల ఫారం లోనే నివాసం ఉంటూ అక్కడే పనిచేస్తున్నాడు. కాగా బుధవారం షెడ్డు కు కవరు చుడుతుండగా, అతను వేసుకున్న నిచ్చెన ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం కేవలం అతని భార్య మాత్రమే ఉండడంతో ఆమె ఒక్కసారిగా భయాందోళనకు గురై రోడ్డుపైకి పరిగెత్తుకు వచ్చి అక్కడే ఉన్న వాహనాలు తనిఖీ కోసం వచ్చిన రూరల్ పోలీసులకు తెలుపగా, వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని రాజుకు సిపిఆర్ చేసినప్పటికీ అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. చనిపోయిన రాజు కుటుంబంతో సహా పది రోజుల క్రితమే పుల్లూరు కు వచ్చాడని, అతను ఇదే షెడ్డులో గతంలో పనిచేసిన అనుభవం ఉండడంతో షెడ్డు ఓనర్ ముత్యం రెడ్డి అతన్ని పది రోజుల క్రితం తిరిగి పిలిపించుకున్నాడని, కాగా రాజు కు ఒక కూతురు ఉండగా, అతని బార్య కడుపుతో ఉందని స్థానికులు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోళ్ల ఫారం షెడ్డు కు అనుకుని ఉండడంతోనే ప్రమాదం జరగవచ్చని పలువురు స్థానికులు అనుకుంటున్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం దూళ్మిట్ట మండలంలోని 17 పాఠశాలల్లోని 900 మంది విద్యార్థులకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, జాలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి చెట్కూరి కమలాకర్ యాదవ్ టై, బెల్టు, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై టై, బెల్టు, ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కమలాయపల్లి, అర్జున్ పట్ల, గ్రామాలకు పూర్తిస్థాయిలో నీరు అందించేలా చూస్తానని అన్నారు. మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణని గత పది సంవత్సరాలు అప్పుల పాలు చేసిందన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తానని అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఐదు లక్షల నిదురు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవడానికి రాజకీయాల్లోకి వచ్చానని అలాంటి పనులు చేసి మంచి పేరు తెచ్చుకుంటానని అన్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన మండల కేంద్రంలో సమీకృత భవనాల నిర్మాణాలు, దూల్మిట్ట, లింగాపూర్ గ్రామాల చెక్ డ్యాం ల పునర్నిర్మాణం తోపాటు పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింహారావు, బైరాన్ పల్లి మాజీ సర్పంచ్ మాజీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలంమధుసూదన్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు లతా రెడ్డి, బెక్కల్ గ్రామ మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ నా రోజు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు బూర గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ గౌడ్, పార్టీ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, పుల్లూరి రాజు, గుంటి మల్లేశం, నల్లగొప్పుల రాజు, వేల్పుల ప్రకాశం, బియ్య మహేష్, సాగర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడలు

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**



మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ క్రీడలు బుధవారం ముగిసాయి. మూడవరోజు హరాశంగా క్రీడలు ముగించారు. బహుమతుల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోక్ డాన్సర్ జాను లిరి,అమూల్య ప్రొటెక్షన్ వేణు,పిఎన్ఆర్ ట్రస్ట్ పోల్కంపల్లి నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా చదువులో తమ ప్రతిభను కనబరిచిన అనంతరం తమకు ఇష్టమైన రంగాలలో తమ ప్రతిభను నిరూపించుకోవాలని విద్యార్థులకు చదువు క్రమశిక్షణ క్రీడా పోటీలు ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న పోల్కంపల్లి నరేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పోల్కంపల్లి నరేందర్ మాట్లాడుతూ కుకునూరు పల్లి మండలం అన్ని రంగాలలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలకి కావలసిన అన్ని వసతులను మరియు ఇతర అవసరాలను తాను ముందుండి నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. వచ్చే సంవత్సరం మరింత ఘనంగా ఎస్ జి ఎఫ్ క్రీడలను నిర్వహించుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా లకుడారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల స్కూల్ డ్రెస్ లకు గాను రూ.10 వేల ను కందూరి ఐలయ్య అందజేస్తానని హామీ ఇచ్చారు. ఎంఈఓ సత్తయ్య మాట్లాడుతూ చదువు మరియు క్రీడలకు ఒక అడ్డ అని తెలిపారు. ఎక్కడికి వెళ్లిన విద్యార్థులు ముందుండి తమ ప్రతిభను కనబరిచి పాఠశాల, తల్లిదండ్రుల పేరూ నీ నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కోల సద్గుణ, మల్లం ఐలయ్య,హాజీ పలువురు నాయకులు మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఉత్త మంత్రి ఉత్తమ్ కు నల్గొండ లో పారిన మల్లన్న సాగర్

# జలాలు కనిపించడం లేవా

**కాళేశ్వరం ప్రాజెక్టు విజయానికి మల్లన్నసాగర్ ప్రాజెక్టు సజీవ సాక్ష్యం**

**కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలను ప్రజా కోర్టులోనే తేల్చుకుంటాం**

**అపర భగీరతుడు కెసిఆర్ కు గోదావరి జాలలతో జలాభిషేకం**

**మల్లన్న సాగర్ లో మర్మోగిన జై హెూ కెసిఆర్ నినాదాలు**

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**తొగుట, ఆగస్టు 03 : మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రజల కరువును తీర్చే కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా భయపడేది లేదని ప్రజా కోర్టులోనే తేల్చుకుంటామని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలను నిరసిస్తూ కేసీఆర్ గారికి మద్దతుగా సిద్దిపేట జిల్లా తొగట మండలంలోని మల్లన్న సాగర్ లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులతో కలిసి కెసిఆర్ తీసుకొచ్చిన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ నీటితోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ల చిత్రపటానికి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని ఎన్నో ప్రాజెక్టులు బ్యారేజీలు పంపు హౌస్ లు, కాలువలు, సబ్ స్టేషన్ లు, భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ తదితర కార్యక్రమములు ఉంటాయన్నారు..94 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే మేడిగడ్డ ప్రాజెక్టు కేవలం నాలుగు వేల కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు మీరు గడ్డకు సంబంధించి రెండు పిల్లలకు కృంగితే మొత్తం లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. గత నాలుగైదు ఏళ్లుగా మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలు ఉమ్మడి మెదక్ జిల్లా నల్గొండ, సిరిసిల్లా జిల్లాలకు వెళ్తుండగా ఒక ఎకరానికి నీళు రాలేవని మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమంత్రిగా మిగిలిపోయాడన్నారు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి ఒక్కసారైనా సిద్దిపేటకు వచ్చావా, జిల్లాకు సంబంధించిన నీటిపారుదల వ్యవస్థల మీద సమీక్ష నిర్వహించావా అని ఆయన ప్రశ్నించారు..ఎల్లంపల్లి నుండి నంది మేడారం గాయత్రి అన్నపూర్ణ రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లకు గోదావరి జిల్లాలు పొంగిపొర్లుతుంటే కాంగ్రెస్ నాయకులకు కళ్ళు కనిపిస్తలేవా అని ఆయన ప్రశ్నించారు.. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అంటున్న కాంగ్రెస్ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టులో నాడు, నేడు ఎలా పనులు నిర్వహిస్తున్నాడని ఆయన ప్రశ్నించారు..మేడి గడ్డ పిల్లర్లకు కు మరమ్మత్తులు చేయాలని ఎన్డీఎస్ ఏ రిపోర్టు ఇవ్వగా రేవంత్ సర్కార్ బుట్ట దాఖలు చేయడం జరిగిందన్నారు.. గతంలో కాంగ్రెస్ సర్కార్ హయాంలో నిర్మించిన సింగూరు, కడెం, ఎల్లంపల్లి, పోలవరం, పులిచింతల, దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు లలో కట్టలు, గేట్లు కొట్టుకపోవడం,, పైపులు పటాకుల్లా ఫేలి పోవడం జరగలేదా, మరి వాటిపై ఎందుకు కమీషన్ లు, విచారణ లు చేయలేదని ఆయన ప్రశ్నించారు.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతున్నట్లు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు.. కాళేశ్వరం ప్రాజెక్టు విజయవంతం అయిందన్న దానికి మల్లన్న సాగరే సాక్షిగా నిలుస్తుందన్నారు. మల్లన్న సాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం లోని కూడ వెళ్లి తోపాటు చెరువుకుంటలకు ఎంతో మేలు జరిగిందని ఆయన తెలిపారు కాలేశ్వరంపై వేసిన గోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ కమిషన్ అన్నారు..మీరు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని సీబీఐ విచారణ లు చేసినా కేసీఆర్ ను ఏమీ చేయలేరని కడిగిన ముత్యంలా బయటకు వస్తాడన్నారు.. నీళ్లిచ్చిన కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు దేవునిగా కొలుస్తారని, ఎన్ని కష్టాలు వచ్చినా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారన్నారు.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తుక్కు తుక్కు కావడం ఖాయమని, 2028లో సీఎం కేసీఆర్ కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి సొసైటీ చైర్మన్ కే హరికృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు భోంపల్లి మనోహర రావు, రాజమౌళి పంతులు, వెంకటనర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చిలువేరు మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, శ్రీనివాస్ గౌడ్, కృష్ణా రెడ్డి, వంశీ కృష్ణా గౌడ్, నారాయణ రెడ్డి, వెంకటేశ్వరశర్మ, రహీం, తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, బాణాల శ్రీనివాస్, లింగం, శేఖర్ గౌడ్, యాదగిరి, బోధనం కనకయ్య, ,, కంది రాంరెడ్డి, కొమ్ము శరత్, అరుణ్ కుమార్ ల తో పాటు నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టి,ఎల్,ఎం మేళ

**మద్దూర్/మేజర్ న్యూస్....**




మద్దూర్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం టి,ఎల్,ఎం నేల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దూరు తహసిల్దార్ ఏజి రహీం హాజరై కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో శ్రమించే చాలా అద్భుతమైన టి.ఎల్.ఎమ్ పరికరాలను తయారుచేసి మంచి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. దీనిద్వారా అభ్యాసన సామర్థ్యాలు మెరుగవుతాయని అన్నారు. అనంతరం విజేతలకు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎంఈఓ వరదరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్**



:ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రూరల్ ఎస్సై రాజేష్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడానికి చెట్లు దోహదపడతాయని, మానవ మనుగడకు స్వచ్ఛమైన గాలి అవసరమని సూచించారు.పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము కొరకు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కిష్టయ్య, సిబ్బంది రాజు, సుభాష్ రెడ్డి, మల్లేశం, రాజు, పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**




మద్దూరు మండలంలోని రేబర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు టీజీ ఈ డబ్ల్యూ ఐడిసి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రేబర్తి గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత అందెశ్రీ తమ స్వగ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడంతో సీఎం ఓ ఆదేశాల మేరకు టి జి ఈ డబ్ల్యు ఐ డి సి అధికారులు పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాలకు కావలసిన అభివృద్ధి పనులను ఉపాధ్యాయులు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రేబర్తి పాఠశాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, నల్ల బాల్ రెడ్డి, గవ్వల గణేష్, ఎర్ర బచ్చల శ్రీకాంత్, కాంట్రాక్టర్ దిడిగం రాజేశం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం వెంటనే అందించాలి

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

మండలం మంగోల్ గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న పంట పొలాల ను పరిశీలించి రైతులతో మాట్లాడిన రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ సర్పంచులు బచ్చలి మైపాల్ కిరణ్ కుమార్ చారి మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో వాటర్ ప్లాంట్ లో గ్యాస్ లీకేజ్ కావడంతో మెదినిపూర్ మంగోల్ మాతుపల్లి గ్రామాల రైతుల పంట పరిశీలించగా సుమారు 60 నుంచి 70 ఎకరాలు పంట నష్టం జరిగింది రైతులు పంట పొలాల దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పి వరి పంట పత్తి చేను డామేజ్ జరిగింది పంట నష్టానికి ఎకరానికి 70 వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వాటర్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఈ సంఘటన జరిగింది ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్ట సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బట్టు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు